విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 308 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-


# పాక్ గడ్డ పై బాంబుల వర్షం





## 100 మందికి పైగా ఉగ్రవాదులు హతం

- 9 ఉగ్రస్థావరాలను వైమానిక దధలం ధ్వంసం
- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు
- కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం
- వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

**న్యూఢిల్లీ,**


భారత యుద్ద విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదధలం ధ్వంసం


-మిగతా 3 లో



భారత్ ఆపరేషన్ సింధూర్



## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం


- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

**న్యూఢిల్లీ,**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమైన దాడిగా

-మిగతా 3 లో

## ఆర్మీ వెంటే మనం




### సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ

- ఆపరేషన్ సింధూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,మే7(ఆర్ఎన్ఎ)**

'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో

-మిగతా 3 లో





## మసూద్ ఆజార్‌కు దెబ్బ

### దాడిలో కుటుంబ సభ్యులు సహా పదిమంది మృతి

**న్యూఢిల్లీ,**

పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై బాంబుల వర్షం కురిపించింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని నేలమట్టం చేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు

-మిగతా 3 లో



## అంతం కాదిది..ఆరంభం మాత్రమే

- అసలు సినిమా ముందుంది
- ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడి అద్భుతం
- ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,**

అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం

-మిగతా 3 లో



## హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ విజయవంతం

- సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం
- అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన
- హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ

**హైదరాబాద్,**

పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల

-మిగతా 3 లో

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమాన సంస్థలు



**న్యూఢిల్లీ**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను

-మిగతా 3 లో



## 26మంది మావోయిస్టుల హతం

- కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

**రాయపూర్,**

తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు

-మిగతా 3 లో

## లంకా దహనంలాగా సైన్యం దాడులు

### ఆపరేషన్ సింధూర్‌పై రక్షణమంత్రి రాజ్‌నాథ్




**న్యూఢిల్లీ,**

ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు

-మిగతా 3 లో








# ఆపరేషన్ సిందూర్

**100 మందికి పైగా ఉగ్రవాదులు హతం**

- 9 ఉగ్రస్థావరాలను వైమానిక దలం ధ్వంసం
- ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు
- కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం
- వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

## ఇండియన్ ఆర్మీ ని శుభాకాంక్షలు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి

హైదరాబాద్/ప్రజా స్వేచ్ఛమే 07

పాక్ ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్స్ సింధూర్ లో తమ సత్తా చూపించిన ఇండియా ఆర్మీ ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను అని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి అన్నారు.ఇండియన్ ఆర్మీ శక్తియుక్తులు ఈ సంఘటన ద్వారా ప్రపంచానికి తెలిసొచ్చయని ఆయన కొనియాడారు.

భారత్ చేతలో పాకిస్తాన్ ఎన్నో పర్యాయాలు ఘోరపరాభావాలు ఎదురైనా బుద్ధి తెచ్చుకొలేదని ఆయన మండిపడ్డారు.

ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలను పక్కనపెట్టి అన్ని పక్షాలు ఏకతాటి మీద ఉండాలని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి అభిప్రాయపడ్డారు.


తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## పాకిస్థాన్ కవ్విస్తే ప్రతీకార దాడికి సిద్ధం..

### కీలక సమావేశంలో NSA అజిత్ దోవల్



న్యూఢిల్లీ ప్రజా స్వేచ్ఛమే 07

ఆపరేషన్ సిందూర్ భారత్-పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వివిధ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల తో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను మరింత రెచ్చగొట్టే ఉద్దేశం భారత్‌కు లేదని, పాకిస్థాన్ కవ్విస్తే మాత్రం ధీటుగా ప్రతీకార దాడులు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తన కౌంటర్ పార్ట్స్‌కు స్పష్టం చేశారు.అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, సౌదీ అరేబియా, జపాన్ దేశాల జాతీయ భద్రతా సలహాదారులతో ఇవాళ అజిత్ దోవల్ సమావేశమయ్యారు. పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలపై జరిపిన మెరుపు దాడుల గురించి వారికి వివరించారు. అదేవిధంగా రష్యా, ఫ్రాన్స్ జాతీయ భద్రతా సలహాదారులతో కూడా దోవల్ సమావేశమయ్యారు. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు మార్క్రో రూబియో, యూకే జాతీయ భద్రతా సలహాదారు జొనాథన్ పావెల్, సౌదీ అరేబియా జాతీయ భద్రతా సలహాదారు ముసైద్ అల్ ఐబన్, సౌదీ అరేబియా జాతీయ భద్రతా సలహాదారు హెచ్‌హెచ్ షేక్ తహనూన్, జపాన్ జాతీయ భద్రతా సలహాదారు మసటక ఒకానోతో దోవల్ భేటీ అయ్యారు. రష్యా జాతీయ భద్రతా సలహాదారు సెర్గీ షోల్గు, ఫ్రాన్స్ ప్రతినిధి వాంగ్ యీతో ఫోన్‌లో మాట్లాడారు.

## భారత్ దాడుల్లో ధ్వంసమైన జైషే ఉగ్రసంస్థ ప్రధాన కార్యాలయం..

న్యూఢిల్లీ,ప్రజా స్వేచ్ఛమే 07

పెహల్‌గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంతో రగిలిపోయిన భారత్.. అందుకు ప్రతీకారం తీర్చుకుంది. పాక్ భూభాగంలోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా మెరుపు దాడులు చేసింది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని పూర్తిగా ధ్వంసం చేసింది.భారత్ జరిపిన ఈ దాడుల్లో జైషే ఉగ్రసంస్థ ప్రధాన కేంద్రం పూర్తిగా ధ్వంసమైంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దాడిలో ఆ భవంతి పూర్తిగా నేలమట్టమైంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. మరోవైపు భారత్ విజయవంతంగా



జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్ 'లో జైషే మహ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కుటుంబం మొత్తం హతమైంది. ఆయన కుటుంబానికి చెందిన 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురు సహాయకులు, పలువురు సన్నిహితులు కూడా మరణించినట్లు సమాచారం. లాహోర్ నుంచి 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ పాక్‌లోనే 12వ అతిపెద్ద నగరం. ఇక్కడ జైషే ప్రధాన కార్యాలయం 18 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ భవంతిని ఉస్మాన్-ఓ-అలీ క్యాంపస్ అని కూడా పిలుస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. ఈ భవనాన్ని మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబసభ్యులు కూడా ఇందులోనే ఉంటున్నట్లు సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ హడ్ అక్ కమిటీల ఏర్పాటు

ప్రజా స్వేచ్ఛ మే 07 నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నకిరేకల్ పట్టణం లోని వినాయక పంక్షన్ హల్ లో జరిగింది నియోజకవర్గం లోని అన్ని మండలాల హడ్ హక్ కమిటీల ఏర్పాటు చేశారు హడ్ హక్ కమిటీలు గ్రామ కమిటీలు చేసుకోవాలని తెలిపారు అన్ని మండలాల కమిటీల తరువాత నియోజకవర్గ కమిటీ అనుబంధం సంఘాల కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి యాతాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ



సమావేశంలో ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధ్యక్షుడు కుందారపు క్రృష్ణా చారి,ఎన్నికల పరిశీలకుడు పులుసు శేఖర్,పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీదర్ రెడ్డి,అదికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్,మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు,బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్ నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్ నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొంపెల్లి అశోక్,రామన్న పేట మండల నాయకులు ఎం ఏ ఫజల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి చింతా రాజు, పార్లమెంట్ ఎస్సీ సేల్ నాయకులు చింతా లక్ష్మన్ పోషబోయిన మల్లేష్,ప్రభాకర్ వాలుగొండ చిరంజీవి చెందే సైదులు,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు

# పాక్ గడ్డ పై బాంబుల వర్షం

(మొదటి తరువాయి)

చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి – పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు- పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడింది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి తరువాయి)

'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధి కారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ల్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.


# ఆర్మీ వెంటే మనం

(మొదటి తరువాయి)

రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# 26మంది మావోయిస్టుల హతం

(మొదటి తరువాయి)



మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## లంకా దహనంలాగా సైన్యం దాడులు

(మొదటి తరువాయి)

గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువ జామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్తిసన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్నారు. ఉగ్రవాద శిబిరాలపై దాడులు చేసి సత్తాచాటారన్నారు. పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేతమైన దాడి చేశారని.. సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనికులకు అభినందనలు తెలిపారు. సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తంగా ఉన్నామని.. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్‌నాథ్ సింగ్ ధన్యవాదాలు చెప్పారు. పహల్గాంలో అమాయకులను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని ఆరోపించారు. పహల్గాంలో అమాయక పౌరులను చంపిన వారినే మట్టు-బెట్టినట్లు- పేర్కొన్నారు. శత్రువకు సరైన బుద్ధి చెబుతామన్నారు. దేశభద్రకు భంగం కలిగించే చర్యలను సహించమన్నారు. ఉగ్రవాద శిబిరాలే లక్ష్యంగా దాడులు చేశామన్నారు. లంకా దహనం చేసిన హనుమంతుడే మాకు ఆదర్శమని.. హనుమాన్ లంకా దహనం చేసినట్లే మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత్ లక్ష్యం పాకిస్తాన్ కాదని.. ఉగ్రవాదులేనన్నారు.

# మసూద్ ఆజార్‌కు దెబ్బ

(మొదటి తరువాయి)

గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు సమాచారం. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మసూద్ అజార్ సోదరి-ఆమె భర్త, మసూద్ మేనల్లుడు-అతడి భార్య, మేనకోడలు, ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు- తెలుస్తోంది. ఈమేరకు జైషే వర్గాలను ఉటంకిస్తూ ఆ కథనాలు పేర్కొన్నాయి. వీరితో పాటు- అజార్ అత్యంత సన్నిహితులు నలుగురు మరణించినట్లు సమాచారం. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ లేదు. భారత్ జరిపిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్ లోని మర్కజ్ సుబాన్‌పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే పథక రచన చేశారు. మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటు-ంబసభ్యులు కూడా దీనిలోనే ఉంటు-న్నట్లు- సమాచారం. దాదాపు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సాయుధ దళాలు దాడులు నిర్వహించాయి. భారత సైన్యం జరిపిన దాడుల్లో తన కుటు-ంబానికి చెందిన 10 మంది సభ్యులు సహా మరో నలుగురు సహాయకులు మరణించారని జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చెప్పారని బీబీసీ ఉర్దూ కథనాలు ప్రచురించింది. ఇక, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని జైష్, లష్కరే-తొయిబా, హిజ్బుల్ ముజాహిదీన్‌లతో సంబంధం ఉన్న తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బుధవారం తెల్లవారుజామున 1.05 గంటలకు భారత్ దాడి చేసింది.

# అంతం కాదిది..ఆరంభం మాత్రమే

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల మధ్య అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు. దాడుల సమయంలో మాజీ ఆర్మీ చీఫ్‌ల నుంచి ఈతరహా స్పందన రావడం గమనార్హం. పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత భారత్ పెద్దఎత్తున విరుచుకుపడింది. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్ర పన్నినట్లు- భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టి.. 'ఆపరేషన్ సిందూర్ ' విజయవంతంగా నిర్వహించినట్లు- సైన్యం ప్రకటించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ మీడియాకు వెల్లడించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. తాజాగా ఈ విషయంపై కేంద్రం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ విలేకరులతో మాట్లాడారు.

# దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

(మొదటి తరువాయి)

తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమాన సర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

## హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ విజయవంతం

(మొదటి తరువాయి)

వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్సొ÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## సంపాదకీయం


# ప్రభుత్వ విద్యార్థి భవిష్యత్తుకు భరోసా కావాలి

ప్రభుత్వ బడుల పనితీరుపై ఈ మధ్యకాలంలో సీఎం నుంచి సామాన్య పౌరుడి వరకు చాలా విస్తృతంగా చర్చ నడుస్తోంది. ఇదొక శుభపరిణామం. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా.. ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపితే తాము కూడా తమ పిల్లలను పంపేందుకు సిద్ధమన్నది ఆయా ఉపాధ్యాయులు చెప్పే మాట. ప్రభుత్వ విద్యలో నాణ్యతా ప్రమాణాలు, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి చేపట్టాల్సిన చర్యల కోసం ఇటీవల ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశం చివరకు వాగ్వివాదాలతో ముగిసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు అంతరాలు లేని నిర్బంధ ఉచిత విద్యను అందించే బాధ్యత ప్రభుత్వాల విధి. అయినా పేద పిల్లలకు నాణ్యమైన విద్య ఒక అందని ద్రాక్షగానే మిగిలిపోతున్నది. ఈ నేపథ్యంలో, రోజురోజుకూ సమాజంలో సామాజిక, ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయి. ధనవంతులు మరింత ధనవంతులుగా పేదవారు మరింత పేదవారుగా మారుతున్నారు. ఈ విషవలయాన్ని ఛేదించేది ఒక్క చదువు మాత్రమేనని డా. బీఆర్ అంబేడ్కర్ చెప్పారు. ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టినా ఫలితాలు మాత్రం అశించిన స్థాయిలో ఉండడం లేదు. ఒకప్పుడు దాదాపు తొంభై ఐదు శాతానికి పైగా విద్యార్థులకు విద్యనందించిన ప్రభుత్వ పాఠశాలలు నేడు విద్యార్థులు లేక వెలవెలబోతున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో 2014%-%15లో 57.19 శాతం మంది విద్యార్థులు ఉండగా 2024-25 నాటికి 73.50 శాతానికి పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం 42.81 శాతం నుంచి 26.50 శాతానికి పడిపోయింది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో తగినంత విద్యార్థుల సంఖ్య లేదని చెబుతూ 2009, 2011, 2015 సంవత్సరాల్లో రేషనలైజేషన్ పేరుతో వేలాది గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. 2020 జాతీయ విద్యావిధానం ప్రకారం విద్యార్థి, ఉపాధ్యాయుల నిష్పత్తి 35:1గా ఉండాలి. కానీ దేశంలోనే అత్యంత కనిష్టంగా మన యూపీఎస్ పాఠశాలల్లో ఈ నిష్పత్తి 13:1 ఉండగా ఉన్నత పాఠశాలల్లో 9:1గా ఉంది. అయినా మరో డీఎస్సీ నిర్వహణ ప్రభుత్వ పరిశీలనలో ఉంది!ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచడానికి బడిబాట, మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల లాంటి కార్యక్రమాలు ఎన్ని చేపట్టినా అడ్మిషన్లు తగ్గుతూనే వస్తున్నాయి. అర్హతలేని వ్యక్తులతో బోధన చేయిస్తున్నా, ఫీజులు భారమైనప్పటికీ తక్కువ స్థాయి, మధ్యతరగతి నుంచి సంపన్నవర్గ తల్లిదండ్రుల వరకు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకే పంపుతున్నారు. తమ పిల్లలను ఇంటర్మీడియట్ వరకు ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివించిన తల్లిదండ్రులు.. వృత్తి విద్యలైన మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సుల్లో మాత్రం ప్రభుత్వ విద్యాసంస్థల్లో అడ్మిషన్ కోసం చూస్తున్నారు. సహజంగానే ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు పోటీపడలేక, వృత్తి విద్య కోర్సుల్లో, ఉద్యోగాల్లో అవకాశాలు రావడం లేదు. ఫలితంగా పేదవారు ఉన్నత విద్యకు, ఉపాధికి దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాన్ని గ్రహించాలి. అడ్మిషన్ల లేమితో ప్రాభవం కోల్పోతున్న ప్రభుత్వ పాఠశాలలకు ఉద్దీపన చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ బడిలో చదివే పిల్లలకు కళ్లు చెదిరే రంగులతో ఆధునిక భవనాలు కాదు వృత్తివిద్య ఉద్యోగ భరోసా కావాలి. ఒకటి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ వృత్తి విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం ప్రత్యేక రిజర్వేషన్ కోటా కల్పించాలి. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి ప్రచారం లేకున్నా ఊహకు అందనన్ని అడ్మిషన్లు పెరుగుతాయి. క్రమంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, బాధ్యతాయుతమైన బోధన, మూల్యాంకనం జరిగి ఒక నూతన సమాజ నిర్మాణానికి బాటలు ఏర్పడతాయి. రాజకీయ పార్టీల మేనిఫెస్టోల్లో ప్రధాన అంశంగా చోటు దక్కి, ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం వస్తుంది.ప్రభుత్వ పాఠశాలలు సమాజ విశ్వాసం కోల్పోతున్న సందర్భంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను పటిష్ఠం చేయాలనే ప్రగతిశీల ప్రకటన చేశారు. ఈ నేపథ్యంలో, టీచర్ల నియమకాలతో పాటుగా ప్రభుత్వ బడిలో చదివే పిల్లలకు ప్రభుత్వ వృత్తివిద్య కాలేజీల ప్రవేశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించే చట్టం చేయడానికి పూనుకోవాలి. అలా కాపాడగలిగితే ప్రభుత్వ విద్యా పరిరక్షణ పితామహుడిగా రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలవడం ఖాయం.

# భారత్ గర్జన ...సింధూరం మెరిసింది..




సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ - భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు- ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువాలాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం. ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్థరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్దాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్థరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు.

## కల్వకుర్తి పట్టణంలో స్పెషల్ డ్రైవ్



**కల్వకుర్తి, ప్రజా స్వేచ్ఛమే 07**
కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు కల్వకుర్తి డిఎస్పి గారి ఆధ్వర్యంలో కల్వకుర్తి సిఐ నాగార్జున మరియు కల్వకుర్తి సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అందరు ఎస్సైలు మరియు వారి సిబ్బంది 50 మంది తో కలిసి కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నందు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ చేశారు ఇట్టి వాహనాలు ట్రాఫిక్ రూల్స్ కి విరుద్ధంగా నడుపుతున్న వారి వాహనాలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు అదే విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు లు కూడా నిర్వహించడం జరిగినది ఈ తనిఖీల్లో భాగంగా ఈరోజు 73 వాహనాలను అదుపులోకి తీసుకొని 8 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేశామని మరియు వీరందరినీ కల్వకుర్తి మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామని అని కల్వకుర్తి ఎస్సై మాధవ రెడ్డి తెలిపారు.

## ఈటల రాజేందర్ ఇంటికి శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి

**కరీంనగర్, ప్రజా స్వేచ్ఛమే 07**
శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ ఆహ్వానంపై ఆయన నివాసానికి విచ్చేశారు. సంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. భక్తి శ్రద్ధలతో పాదపూజ నిర్వహించిన ఈటల రాజేందర్, జమున దంపతులు,స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంతో,మంత్రోచ్చారణలు,వేదపారాయణం ఆలయాన్ని తలపించేలా మారింది. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు,ఆధ్యాత్మికతను ఆస్వాదిస్తూ పాల్గొన్నారు. స్వామి ఆశీస్సులు అందుకున్న ప్రజలు,జీవితానికి మార్గదర్శనం లభించిందని భావించారు.

## కల్వకుర్తి లో నూతన కోర్టు భవనం నిర్మించాలి

**-బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి**



**కల్వకుర్తి, ప్రజా స్వేచ్ఛమే 07**
కల్వకుర్తి పట్టణంలో నూతన కోర్టు భవనం ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు ప్రాంగణంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 1938 లో నిర్మించిన భవనం అని అన్నారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే భవనంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు భవనం ఎప్పుడు కూలిపోతుందో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు. రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కాకముందు కొడంగల్ ఎమ్మెల్యే గా వ్యవహరించిన సందర్భంలో కోర్టు ను సందర్శించారని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు.ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతామని తెలిపారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు

**ఆమనగల్, ప్రజా స్వేచ్ఛమే 07**
శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు ఆమనగల్ పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సాంప్రదాయబద్ధంగా,భక్తి శోభతో నిర్వహించబడ్డాయి. వేదమంత్రాల తో ఆలయ ఆవరణ అంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో విరబొమ్మ రామ్ మోహన్,బి. నరసింహ,డాక్టర్ శ్రీనివాస్, బిక్కుమాండ్ల పాండయ్య,శ్రీ రామదూత పీఠాధిపతి శివానంద స్వామి,బొజ్జ నరసింహ,కండె హరిప్రసాద్, పాపి శెట్టి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 9 టెర్రర్ క్యాంప్‌లు.. జస్ట్ 24 నిమిషాల్లో ఖతం..






**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

**న్యూఢిల్లీ, ప్రజా స్వేచ్ఛ**

భారతీయ పౌరుల ఊపిరి తీసి.. హాయిగా సేద తీరుతున్న ఉగ్ర మూకలను ఊచకోత కోసింది ఇండియన్ ఆర్మీ. సరిగ్గా తెల్లవారుజాము సమయంలో.. ఊహించని రీతిలో అటాక్ చేసి ఆ నర రూప రాక్షసుల అంతు చూసింది. 9 ఉగ్ర శిబిరాలపై ఏక కాలంలో 24 క్షిపణులు దాడి చేసి సమస్తం నేలమట్టం చేశాయి. ఇంత విధ్వంసం కేవలం 24 నిమిషాల్లోనే పూర్తవడం విశేషం. పెళ్లై పది రోజులైనా కాకుండా.. సింధూరానికి దూరమైన ఆడబిడ్డ కన్నీటి సాక్షిగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రమూకల అంతు చూసింది ఇండియన్ ఆర్మీ. మే 7వ తేదీన తెల్లవారుజామున 1:05 నుంచి 1:30 గంటల వరకు భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించాయి. కేవలం 24 నిమిషాల్లోనే ఉగ్రమూకల స్థావరాలను నేలమట్టం చేశాయి.

**ఇండియన్ ఆర్మీ దెబ్బకు ఉగ్రవాదులు కకావికలం..**

24 క్షిపణలు ఏక కాలంలో ఎటాక్ చేయడంతో ఉగ్రవాదులు కకా వికలం అయ్యారు. పేలుడు సంభవించిన సమీపంలోని ఉగ్ర వాదులు భయంతో అటూ ఇటూ పరుగులు తీయడం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌తో కలిసి మాట్లాడుతూ ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ఈ ఆపరేషన్ జరిగిందని అన్నారు. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థలు జరిపిన దాడిలో ఒక నేపాలీ జాతీయుడు సహా 26 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడ్డారు. దీనికి ప్రతిచర్యగానే.. ఈ అటాక్ అని స్పష్టం చేశారు.ఈ ఆపరేషన్ వ్యూహంలో మార్పును సూచిస్తుందని కల్నల్ ఖురేషి అన్నారు. 'గత మూడు దశాబ్దాలుగా, పాకిస్తాన్ పీవోజేకే, పాకిస్తాన్ అంతటా రిక్రూట్‌మెంట్ కేంద్రాలు, శిక్షణా ప్రాంతాలు, లాంచ్ ప్యాడ్‌లు వంటి ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మిస్తోంది. ఈ ఆపరేషన్ ఆ సౌకర్యాలను కూల్చివేసి భవిష్యత్తులో దాడులను నిరోధించడానికి ఉద్దేశించింది' అని ఆమె చెప్పారు. 'భారతదేశంపై మరిన్ని దాడులు జరగబోతున్నాయని మా నిఘా వర్గాలు సూచించాయి. అందుకే.. ఈ ఉదయం ఉగ్రవాద నిర్మూలనా ఆపరేషన్ చేపట్టాం. మా హక్కును మేము ఉపయోగించుకున్నాం. మా చర్యలు తీవ్రతరం కానివి. బాధ్యతాయుంగా ఉన్నాయి. ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలను కూల్చివేయడం పైనే దృష్టిసారించడం జరిగింది.' అని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అన్నారు.

**దాడులు జరిగిన ఉగ్రస్థావరాలివే..**

ముజఫరాబాద్, కోట్లి, బహవల్పూర్, రావలకోట్, చక్స్వారీ, భీంబర్, నీలం వ్యాలీ, జీలం, చక్వాల్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇండియన్ ఆర్మీ దాడులు చేసింది. ఇవన్నీ ఉగ్రవాద శిబిరాలకు స్థావరాలుగా నిఘా సంస్థలు చాలా కాలంగా అనుమానిస్తున్నాయి. ఈ ప్రదేశాలు లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ లతో అనుబంధంగా ఉన్నాయని బలమైన ఆధారాలు కూడా ఉన్నాయి. ఈ రెండు ఉగ్రవాద సంస్థలు భారతదేశంలో అనేక సంవత్సరాలుగా దాడులకు పాల్పడ్డాయి. ఇక దాడికి గురైన తొమ్మిది ప్రదేశాలలో ఐదు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉన్నాయి. నాలుగు పాకిస్తాన్ ప్రధాన భూభాగంలో ఉన్నాయి. ముఖ్యంగా బహవల్పూర్ జెఎంకు బలమైన కోటగా ప్రసిద్ధి చెందింది. ముజఫరాబాద్, భీంబర్‌లను గతంలో భారత భద్రతా సంస్థలు కాశ్మీర్‌లోకి చొరబడటానికి రవాణా, లాజిస్టిక్స్ పాయింట్లుగా గుర్తించాయి. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం.. ఆపరేషన్ సిందూర్ సూపర్ సక్సెస్ అయ్యింది. లక్షిత స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయి. శిక్షణా శిబిరాలు, ఆయుధ గోదాములు, స్టేజింగ్ సౌకర్యాల ధ్వంసమైనట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ విస్తృతంగా జరిగినప్పటికీ.. పాకిస్తాన్ సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకోలేదు.

**భారీ నష్టం..**

భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో 70 మందికి పైగా ఉగ్రవాదులు మరణించగా.. 60 మందికి పైగా గాయపడ్డినట్లు సమాచారం. భూమి నుండి, ఆకాశం నుండి ప్రయోగించే క్షిపణులను ఉపయోగించి భారత్ ఈ దాడులు చేసింది. నిఘా డ్రోన్‌ల ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణ.. తక్కువ పౌరుల ప్రాణనష్టంతో లక్ష్య చేధనను నిర్ధారించబడటానికి వీలు కల్పించిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థినికి విమాన ప్రయాణం కల్పించిన....కలెక్టర్ ఇలా త్రిపాఠి



**మాడుగులపల్లి/ నల్గొండ/ ప్రజా స్వేచ్ఛ**

మాడుగులపల్లి మండలానికి చెందిన కస్తూర్బాగాంధీ విద్యార్థిని పి.ప్రసన్న పదవ తరగతిలో 600 గాను 563 మార్కులు సాధించింది. కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రసన్న 17/05/2025 నాడు విమాన ప్రయాణం చేయనుంది. గతంలో కేజీబీవీ పాఠశాలలు సందర్శించిన సమయంలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి విమాన ప్రయాణ హామీని ఇచ్చారు. మాడుగులపల్లి మండలం కేజీబీవీ పాఠశాలకు చెందిన పి.ప్రసన్న అత్యధిక మార్కులు సాధించడంతో, హైదరాబాదు నుండి విశాఖపట్నం వరకు విమాన ప్రయాణానికి సంబంధించిన టికెట్స్ బుధవారం కలెక్టరేట్ ఆఫీస్ నందు విద్యార్థిని పి.ప్రసన్నకు మరియు విద్యార్థిని తో పాటు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత కు టికెట్లు అందజేశారు. ఈ విషయమై కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినికి అత్యధిక మార్కులు రావడం, కలెక్టర్ ఇలా త్రిపాఠీ విమాన ప్రయాణానికి టికెట్స్ అందించడం చాలా ఆనందంగా ఉంది అని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బిక్షపతి, సబ్-కలెక్టర్ నారాయణ అమిత్, మాడుగులపల్లి కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, విద్యార్థిని ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వివాహా ప్రధానానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**గోపాల్ పేట్ , ప్రజా స్వేచ్ఛ**

మండల పరిధిలోని బుద్దారం గ్రామానికి చెందిన సోడె వెంకటయ్య కూతురు చరిత వివాహా ప్రధానానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై వధువును ఆశీర్వదించారు.మాజీ మంత్రి వెంట మండల నాయకులు తిరుపతయ్య యాదవ్, చంద్రశేఖర్,మతీన్, బిళ్ళకంటి రాజు,శ్రావణ్ కుమార్, వెంకటయ్య, కృష్ణారావు,హర్యా నాయక్,శేఖర్ గౌడ్,లక్ష్మయ్య,లచ్చ గౌడ్,పుల్యా, రాందాస్ వెంకటేష్,ఎండీ.గౌస్,మల్లెల,రాజు,సిద్ది రాములు,గోపాల్ రావు,కుర్మయ్య, తోళ్ల రవి,యాదయ్య,రాముడు, ఓంకార్,రాజు,మాసయ్య,కావలి కృష్ణయ్య,రంగయ్య, అర్జునయ్య,భీముడు,శ్రీను, వెంకట స్వామి, లక్ష్మణా చారి, మల్లేష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.



**ప్రజా స్వేచ్ఛ,ఎల్లారెడ్డిపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా/// ఎల్లారెడ్డిపేట మండలంలోని ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడిసినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల వలన ఐకెపి కొనుగోలు కేంద్రాలలో వడ్లు కొంత తడిసిన మాట వాస్తవమేనని అయినప్పటికీ రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు వడ్లు మొలకెత్తిన సరే కొనుగోలుకేంద్రాల ద్వారా సేకరించి అవసరమనుకుంటే గోదాములలో నిలువ చేయడానికి ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారిని ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని దొమ్మాటి నర్సయ్య తెలిపారు

## వాట్సాప్ గ్రూపులలో రెచ్చగొట్టే పోస్టులు ఒకరిపై కేసు నమోదు.

**ఎస్సై వీ గోవర్ధన్.**




**నల్లబెల్లి, ప్రజా స్వేచ్ఛ**

తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని కాంగ్రెస్ నాయకులను దుర్భాషలాడుతూ వాట్సాప్ గ్రూప్ లలోపోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నల్లబె ల్లి ఎస్సై వి. గోవర్ధన్ తెలిపారు వివరాల ప్రకారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల తండా కి చెందిన గుగులోతు నరేష్ కుమార్. తండ్రి పేరు ఊక్యా. తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని కాంగ్రెస్ నాయకులే తనకు ఇల్లు రాకుండా క్యాన్సల్ చేశారని వారిని ఇష్టం వచ్చినట్లు బూతులు తిడుతూ మీ అంతు చూస్తానని బెదిరిస్తూ రెచ్చగొట్టే విధంగా శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా తప్పుడు ఆరోపణలతో ప్రచారంచేస్తూ ముచింపుల తండాకు చెందిన వాట్సాప్ గ్రూప్ లలో పోస్టులు పంపిన నరేష్ కుమార్ పై కేసు నమోదు చేశామని దర్యాప్తు అనంతరం చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## ప్రజలకు అందుబాటు ధరల్లో యమహా బైక్ లు

**షోరూమ్ ను ప్రారంభించిన ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,**



**మిర్యాలగూడ, ప్రజా స్వేచ్ఛ**

ప్రజలకు అందుబాటు దరలలో యమహా బైక్ లు అమ్మాలని,బెస్ట్ సర్వీసింగ్ ఇవ్వాలని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ కోరారు.బుధవారం మిర్యాలగూడ సాగర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నా యమహా షోరూమ్ ను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులకు నచ్చిన విదంగా బైక్ లు అందుబాటులో ఉంచాలన్నారు. యువకులకు, మహిళలకు ఉపయోగించే విదంగా ద్విచక్ర వాహనాలు ఉండాలన్నారు. సరసమైన ధరలకు బైకులు ఇవ్వాలన్నారు. కొత్త టెక్నాలజీతో వాహనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏమహా షో రూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్, కాంగ్రెస్ నాయకులు ముజ్జ రామకృష్ణ, తెలంగాణ సేల్స్ హెడ్ సత్యనారాయణ, కమలాకర్, నల్గొండ ఏమహా మెయిన్ బ్రాంచ్ హెడ్ హేమందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్, పిసిసి మాజీ సభ్యులు పగిడి రామలింగ యాదవ్, నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి బాలు, చంద్రారెడ్డి, త్రిపురారం మండల మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు నజీమ్, దేశిడి శేఖర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, ఎం ఏ సలీం, అరిఫ్, కుందూరు నరసింహారెడ్డి మైలారుశెట్టి సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదులను ఏరివేయడం పట్ల హర్షం...తిరుమలగిరి అశోక్



**మిర్యాలగూడ , ప్రజా స్వేచ్ఛ**

ఆపరేషన్ సింధూర్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాం లో గత నెలలో భారతీయులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మంది భారతీయులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేయాలని భారతదేశం మొత్తం ముక్తకండంతో కోరుకుంది భారతదేశ పౌరులందరూ పార్టీలకతీతంగా, కులాలకతీతంగా, మతాలకతీతంగా ఐక్యంగా ఉండి భారతదేశం జోలికి వస్తే అంతం చేస్తాం అనే విధంగా భారతదేశ ప్రజలందరూ ముందుకు సాగిన సందర్భంలో నేడు జరిగిన ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రముఖలను మట్టు పెట్టినందుకు భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భారత ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నామని ఆయన అన్నారు. భారత్ ప్రజల జోలికి వస్తే పాకిస్తాన్ భరతం పడటానికి భారత పౌరులందరూ సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, గోపి, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలి

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్ ,ప్రజా స్వేచ్ఛ

పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే స్పందిస్తూ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి ఏ చర్య అయినా కూకటివేళ్ళతో పెకిలించి వేయాలి. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందాం.... భారతీయుడైనందుకు గర్విస్తున్నాను.

## భావి తరాలు బావుండాలి

**- బెంగళూరు పాస్టర్ దాస్**

**- మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ చర్చిలో సండే స్కూల్ టీచర్ల శిక్షణ**

**-పాస్టర్ నవీన్ లాజరస్**





ఎటపాక: ప్రజా స్వేచ్ఛ

భావి తరాలు బాగుండాలంటే నేటి యువత, చిన్నారులు సమాజం పట్ల బాధ్యత కలిగి అవగాహన పెంచుకోవాలని బెంగళూరు ఎంఎంసిఐ పాస్టర్ దాస్ అన్నారు. ఎటపాక మండలం మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్, హెప్సీబా ఆధ్వర్యంలో బుధవారం ఒక్క రోజు సండే స్కూల్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ లో బెంగళూరు మెస్సయ్యా మినిస్ట్రీస్ చర్చ్ ఇండియా(ఎంఎంసిఐ) పాస్టర్ దాస్ ముఖ్య అతిథిగా హాజరై అవగాహన కల్పించారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టు ఇప్పుడు బాలలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిపించాలని అందుకు తగిన విధంగా అందరూ బాధ్యత వహించాలని అన్నారు. సమాజంలో యువత పాత్ర కీలకమని ప్రస్తుతం దేశంలో భయంకర పరిస్థితులు చూస్తున్నామని అందుకు ప్రధాన కారణం దురలవాట్లేనని గుర్తుచేశారు. ఇందులో భాగంగా పిల్లలకు కథలు నేర్పించే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణకు తెలుగు రాష్ట్రాల తో పాటు ఒడిశా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలనుంచి క్రైస్తవులు హాజరయ్యారు. జాన్, శ్రీజ, మేరి, సరిత, సంగీత, ఒనేసిము, రవికాంత్, తిమోతి, గిద్యోను, పెదబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి డిప్యూటీ కమీషనర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రశాంతి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన

**గచ్చిబౌలి డివిజన్ కార్పోరేటర్ గంగాధర్ రెడ్డి**




శేరిలింగంపల్లి ,ప్రజా స్వేచ్ఛ

శేరిలింగంపల్లి జోన్ డిప్యూటీ కమీషనర్ గా నియమితులైన శుభ సందర్భంగా ప్రశాంతి ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్ తో చర్చించడం జరిగింది.పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అని కోరారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

# ఆపరేషన్ సిందూర్..
# పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు





హైదరాబాద్: ప్రజా స్వేచ్ఛ

దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టం చేశారు. అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇవాళ(బుధవారం) ఉదయం 11 గంటలకు ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆపరేషన్ సిందూర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎస్, డీజీపీలతో పాటు అందుబాటులో ఉన్న మిలిటరీ అధికారులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అసవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఇవ్వాలని అన్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిలువలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని అన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు... ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు.రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

## మన్యం వీరుడు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమిధం.



**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**



కూకట్ పల్లి ,ప్రజా స్వేచ్ఛ

మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు వందో వర్ధంతి సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో జోగులమ్మ గద్వాల జిల్లా కేంద్రంలో ఆయన స్థూపం దగ్గర పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచెడు కార్తీక్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తిగా ఎదిగిన అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నారు.బ్రిటిష్ వారు దేశంలోని అన్ని వర్గాల ప్రజలను వేధించారు. ముఖ్యంగా గిరిజనుల హక్కులని కాల రాశారు. అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వారిని ఎదిరించారు. అల్లూరి దాటికి తట్టుకోలేక బ్రిటిష్ వారు 1924 ఏప్రిల్ 17 న మన్యానికి కలెక్టరు (స్పెషల్ కమిషనర్)గా రూథర్ ఫర్డ్ ను నియమించారు. లిప్రభుత్వాధికారులను, పోలీసులను ముప్పుతిప్పలు పెట్టేవాడు. ఆహార ధాన్యాలు కొల్లగొట్టేవాడు. విప్లవ ద్రోహులను దారుణంగా శిక్షించేవాడు. అతనికి ప్రాణభయం లేదు. సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన 28 సంవత్సరాలకు ఆగస్టు 15, 1947న భారత ప్రజలకు స్వాతంత్రం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వీరెల్లి దానయ్య, రామకృష్ణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శత్రుపూరిత పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!





**బాలానగర్ డిసిపి సురేష్ పిలుపు**



కూకట్ పల్లి ,ప్రజా స్వేచ్ఛ

శత్రుపూరిత పరిస్థితులను, శత్రువుల దాడుల ఎదుర్కోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాలానగర్ డిసిపి సురేష్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బాలానగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమానికి బాలానగర్ డిసిపి సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి సురేష్ కుమార్ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని పోలీసులకు అందించాలని కోరారు. ఇండ్లపై జరిగే దాడుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. జనసందోహం ఎక్కువగా ఉన్నటువంటి హెూటళ్లు, సినిమహాళ్లు, ఫంక్షల్ హాల్లో కుందురంగా ఉండాలని కోరారు. అధికారిక వర్గాల నుండి వచ్చే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని మూలాలపై ఆధారపడవద్దని సూచించారు. విధులను నిర్వహిస్తున్న పోలీసులు, మిలిటరీ అధికారులు, వాయు సేన అధికారుల ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టవద్దని కోరారు. స్థానిక కాలనీలు, బస్తీల్లో ఎక్కడైనా అలజడులు, సంఘటనలు జారితే ముందుగా ప్రజలను ఇళ్ల నుండి దూరంగా తరలించాలని, కంగారు పడకుండా సమాచారాన్ని పోలీసులకు లేదా డయల్ 100 కు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాయుసేన అధికారులు, బాలానగర్ ఎసిపి హనుమంత రావు, బాలానగర్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, ట్రాఫిక్ సిఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

## పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు



**ప్రజా స్వేచ్ఛ మే 07 వలిగొండ ( ప్రతినిధి)**
మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ద్వాదశ 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న ఉత్సవాలలో బుధవారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవము ఘనంగా నిర్వహించారు వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ మంత్రోచ్ఛారణల నడుమ అందంగా ముస్తాబు చేసిన కళ్యాణ మండపంలో అమ్మవారికి స్వామివారి చేత మాంగల్య ధారణ చేశారు కల్యాణోత్సవం తిలకించేందుకు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు కళ్యాణానికి ముందు ఆలయంలో నిత్యవహనములు బలిహరణం సాయంత్రం స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆలయం మాజీ చైర్మన్ నానామాల ఉప్పలయ్య వెంకటనారాయణ చారి యాదగిరి ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ పదేండ్ల పండుగ కార్యక్రమాలలో భాగంగా

## బోటానికల్ గార్డెన్ లో బర్డ్ వాక్

**ప్రజా స్వేచ్ఛ మే 07 శేరి లింగంపల్లి ప్రతినిధి**




కొత్తగూడ బోటానికల్ గార్డెన్ లో వచ్చే ఆదివారం 11-05-2025 న, ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ పదెండ్ల పండుగ కార్యక్రమాలలో భాగంగా "బోటానికల్ గార్డెన్ లో బర్డ్ వాక్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ యొక్క కార్యక్రమానికి పిల్లలు పెద్దలు అందరూ ఆహ్వానితులేనని, పాల్గొనే వారు పక్షుల జాతులను గుర్తించడం, పక్షులు ఏ రకమైన వాతావరణంలో మరియు ఏ రకమైన వృక్షాలలో గూళ్ళు కడతాయి అనేది తెలుసుకోవచ్చు, పక్షుల ఆహారపు అలవాట్ల గురించి, పక్షులు ఎలా కదులుతాయి, ఎగురుతాయి, మరియు వాటి సామాజిక ప్రవర్తనలు ఎలా ఉంటాయో మా యొక్క పక్షి నిపుణులు మరియు నేచురలిస్ట్ లు వచ్చిన వారికి పక్షులను చూపిస్తూ క్షుణ్ణంగా వివరిస్తారని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎకో టూరిజం రంజిత్ నాయక్ వివరించారు. ఈ యొక్క పక్షి వీక్షణ (బర్డ్ వాక్) కార్యక్రమం లో పాల్గొనాలనుకునే వారు మరిన్ని వివరాల కోసం 98852 98980, 73823 07476 నెంబర్ లను సంప్రదించాలని వారు కోరారు.

# పది లో ది కౌల్డాన్ హైస్కూల్ విద్యార్థిని దేవి షి ఝూన్సీకి అత్యధిక మార్కులు

## దేవి షి ఝూన్సీని సత్కరించిన పాఠశాల నిర్వాహకులు






**ప్రజా స్వేచ్ఛ మే 07 హైదరాబాద్ ప్రతినిధి**
ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చంపాపేటలోని ది కౌల్డాన్ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని గుమ్మల్ల దేవేషి ఝూన్సీ 587/600 మార్కులను సాధించింది. అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థిని గుమ్మల్ల దేవేషి ఝూన్సీని పాఠశాల నిర్వాహకులు పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపక బృందంచే పాఠాలను బోధించడం ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రవీందర్ యాదవ్ కు పార్టీలో సముచిత స్థానం

## -మాజీ మంత్రి హరీష్ రావు



**ప్రజా స్వేచ్ఛమే 07 శేరి లింగంపల్లి ప్రతినిధి**
మాజీ మంత్రి హరీష్ రావు ప్రశంసలు రాజకీయంగా రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంది పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతం రానున్న పదవుల పంపకాల్లో సముచిత స్థానం దక్కుతుంది సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తాంఏ బాధ్యత ఇచ్చినా సంతోషంగా పని చేస్తాంమళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మా లక్ష్యం భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి ఉద్యమ స్ఫూర్తితో శేరిలింగంపల్లిలో పార్టీ కోసం ముందుండి పోరాడాలని బీఆర్ఎస్ నేత రవీందర్ యాదవ్ కు మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీష్ రావు సూచించారు పార్టీలో మంచి భవిష్యత్ ఉంటుందని, త్వరలో జరిగే పదవుల పంపకాల్లో అవకాశం దక్కనుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసంలో ఆయనను రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో జరిగిన వివాదం నాటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. రవీందర్ యాదవ్ ముందుండి పోరాడారని హరీష్ రావుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వివరించారు. స్థానికంగా మంచి పేరున్న యువనేతగా రవీందర్ యాదవ్ ఎదుగుతున్నారని కొనియాడారు. అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో భారాస పార్టీనే రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలోని ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని,మరోసారి అలాంటి పొరపాట్లు జరగవని వెల్లడించారుప్రజా సమస్యలపై పోరాడాలని రవీందర్ యాదవ్ కు సూచించారు త్వరలోనే గుడ్ న్యూస్ ఉంటుందని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలను మరింత ప్రజల్లోకితీసుకువెళ్లనున్నట్లుగా తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. ఎంత మంది పార్టీలు మారినా రానున్న అన్ని ఎన్నికల్లో భారాస గెలుపును ఎవరూ ఆపలేరని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన సంతోషంతో పని చేస్తామని వెల్లడించారు.

# గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు..

**ప్రజా స్వేచ్ఛ మే 07 శేరిలింగంపలి ప్రతినిధి(అశోక్ )**
మసీద్ బండ మారబోయిన రవి యాదవ్ కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ లోకి గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువత జాయిన్ కావడం జరిగింది. బి ఆర్ ఎస్ యువ నాయకులు రవి యాదవ్ మాట్లాడుతూ పార్టీ లకి యువత వెన్న ముక లాంటిది మా పార్టీ లోకి చేరడం మాకు ఎంతో సంతోషం గా ఉంది అంటూ చెప్పుకొచ్చారు. అనంతరం యూత్ లీడర్ సాయి మాట్లాడుతూ కే టీ ఆర్ హైదరాబాద్ కి చేసిన సేవలు



అందరు మరిచి కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక చేసింది ఏం ఉంది అని దుయ్య బట్టారు. రేవంత్ రెడ్డి ఎపుడు చూడు కే సి ఆర్ మీద లేదా బి ఆర్ ఎస్ గవర్నమెంట్ మీద చెడు గా చెప్పడం తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏం లేదు అని చెప్పుకొచ్చారు. ఈసారి వచ్చేది బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి వస్తుంది అని అన్నారు మా యువత మద్దతు ఎల్లవేళలా మారబోయిన రవి యాదవ్ ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు, గడ్డం శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్ యాదవ్, స్వామి,కార్తీక్, మనోజ్, ఆకాష్, చోటు, చరణ్, బన్నీ, ఆకాష్ కుమార్, సాయి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.


# పదోన్నతి పొందిన జ్యోతి కి అభినందనలు తెలిపిన ప్రముఖులు



**ప్రజా స్వేచ్ఛ మే 07 రామన్నపేట ప్రతినిధి**
రామన్నపేట పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ లో చైతన్య మేడం కు ఆఫీసర్ నుండి బ్యాంకు మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా వీడ్కోలు కార్యక్రమాన్ని బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ ఘనంగా నిర్వహించారు కస్టమర్లకు కెనరా బ్యాంక్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా రామన్నపేట కెనరా బ్యాంకు కు మంచి పేరు రావాలని కోరారు చైతన్య కు శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు వారికి తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కే చాంద్ బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కన్నేకంటి వెంకటాచారి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆఫీసర్ సందీప్ బ్యాంకు సిబ్బంది,నిరంజన్ రెడ్డి శ్రీధర్,పాపయ్య,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# నెమలికాల్వలో ఎరువుల దుకాణం ప్రారంభించిన.

## -వాసుదేవ్



**ప్రజా స్వేచ్ఛ మే 07 వలిగొండ**
మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో నాగర్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ప్రోపరేటర్ అంబోజు అంజయ్య ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత వంగాల వాసుదేవ్ గౌడ్ పాల్గొని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పది గ్రామాల రైతులకు ఎరువుల దుకాణం అందుబాటులో ఉంటుందని అన్నారు రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల విత్తనాలను ఎరువులను మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్దెల సందీప్ గౌడ్ బిక్షపతి గౌడ్ రమేష్ రేగు శీను శ్రీనివాస్ బిజెపి నాయకులు కాశీనాథ్ ఎర్ర సోమిరెడ్డి చుట్టుపక్క గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ హడ్ అక్ కమిటీల ఏర్పాటు

**ప్రజా స్వేచ్ఛ మే 07 నకిరేకల్ నియోజకవర్గ ప్రతినిధి**
తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నకిరేకల్ పట్టణం లోని వినాయక పంక్షన్ హాల్ లో జరిగింది నియోజకవర్గం లోని అన్ని మండలాల హడ్ హక్ కమిటీల ఏర్పాటు చేశారు హడ్ హక్ కమిటీలు గ్రామ కమిటీలు చేసుకోవాలని తెలిపారు అన్ని మండలాల కమిటీల తరువాత నియోజకవర్గ కమిటీ అనుబంధం సంఘాల కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ యాతాకుల అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు కమిటీ మాజీ అధ్యక్షుడు కుందారపు క్రిష్ణా చారి,ఎన్నికల పరిశీలకుడు పులుసు శేఖర్,పార్లమెంటు కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీదర్ రెడ్డి,అదికార ప్రతినిధి నక్కారాంభనేష్ ముదిరాజ్,మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన



కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు,బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్ నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్ నార్కట్ పల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొంపెల్లి అశోక్,రామన్న పేట మండల నాయకులు ఎం ఏ ఫజల్ మండల మాజి ప్రధాన కార్యదర్శి చింతా రాజు, పార్లమెంట్ ఎస్సీ సేల్ నాయకులు చింతా లక్ష్మన్ పోషబోయిన మల్లేష్,ప్రభాకర్ వాలుగొండ చిరంజీవి చెందే సైదులు,అంజయ్య, తదితరులు పాల్గొన్నారు



# సింగిల్‌గానే ఉన్నా!

'కెరీర్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. జయాపజయాలు మన చేతిలో ఉండవు. ప్రయత్నించడం వరకే మన పని. ఫలితంతో సంబంధం లేకుండా వృత్తిని ప్రేమిస్తూ ముందుకు వెళ్తున్నా' అని చెప్పింది కథానాయిక కేతిక శర్మ. ఈ భామ శ్రీవిష్ణుతో కలిసి నటించిన తాజా చిత్రం 'సింగిల్' ఈ నెల 9న విడుదలకానుంది. గీతా ఆర్ట్స్ నిర్మించిన ఈ చిత్రానికి కార్తీక్‌రాజు దర్శకుడు. ఈ సందర్భంగా మంగళవారం కేతిక శర్మ విలేకరులతో ముచ్చటించింది. ఈ సినిమాలో తాను పూర్వ అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తను ప్రాక్టికల్‌గా ఆలోచించే స్వతంత్ర భావాలు గల యువతి అని చెప్పింది. ఆద్యంతం చక్కటి వినోదంతో సాగే ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని, హృదయాన్ని తాకే ఎమోషన్స్ కూడా ఉంటాయని తెలిపింది.శ్రీవిష్ణుతో పనిచేయడం హ్యాపీగా ఉందని, తన కామెడీ టైమింగ్ చాలా స్పెషల్ అని కేతిక శర్మ పేర్కొంది. డ్రీమ్ రోల్ గురించి చెబుతూ 'రష్మిక మందన్న ప్రస్తుతం గీతా ఆర్ట్స్‌లో 'గర్ల్‌ఫ్రెండ్' సినిమా చేస్తున్నది. అందులో ఆమెది అద్భుతమైన పాత్ర. ఆ తరహా క్యారెక్టర్ చేయాలన్నది నా డ్రీమ్. సాయిపల్లవి, కీర్తి సురేష్ మాదిరిగా పర్‌ఫార్మెన్స్ స్కోప్ ఉన్న రోల్స్ కోసం ఎదురుచూస్తున్నా' అని చెప్పింది. తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ 'ప్రస్తుతానికైతే సింగిలే. మనసుకు నచ్చిన వారు తారసపడితే ప్రేమలో పడతానేమో? ఇప్పుడు నా దృష్టంతా కెరీర్ మీదే ఉంది' అని చెప్పుకొచ్చింది.

# రూ.100 కోట్ల క్లబ్‌లో సూర్య 'రెట్రో'

తమిళ సూపర్ స్టార్ సూర్య నటించిన రెట్రో చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరింది. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించగా, శ్రియ ప్రత్యేక గీతంలో కనిపించారు. 65 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమాను సూర్య, జ్యోతిక నిర్మించారు.మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే మిశ్రమ స్పందనలను అందుకున్న విషయం తెలిసిందే. తెలుగులో ఈ సినిమాకు నెగిటివ్ టాక్ వచ్చిన తమిళంలో మాత్రం మంచి టాక్‌ను తెచ్చుకుంది. తాజాగా ఈ చిత్రం రూ.100 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. గతంలో వచ్చిన కంగువ ఆశించిన విజయం సాధించకపోయినా, రెట్రో మిశ్రమ టాక్‌తో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం సూర్య క్రేజ్‌కు నిదర్శనమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. విడుదలైన 7 రోజుల్లోనే వంద కోట్ల క్లబ్‌లో చేరడం పట్ల సూర్య అభిమానులు సంతోషం వ్యక్తం





# వింటేజ్ ఇళయరాజా మ్యాజిక్

రాజేంద్రప్రసాద్, అర్చన ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'షష్టి పూర్తి'. పవన్‌ప్రభ దర్శకుడు. రూపేష్, ఆకాంక్ష సింగ్ నాయకానాయికలుగా నటించారు. మా ఆయి ప్రొడక్షన్స్ పతాకంపై రూపేష్ నిర్మించారు. ఈ సినిమాను ఈ నెల 30న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఎన్నో ప్రత్యేకతల సమాహారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, 'లేడీస్ టైలర్' విడుదలైన 38 ఏళ్ల తర్వాత రాజేంద్రప్రసాద్, అర్చన కలిసి నటించడం, ఆస్కార్ గ్రహీత ఎం.ఎం.కీరవాణి తొలిసారి మేస్ట్రో ఇళయరాజా స్వర సారథ్యంలో పాట పాడటం సినిమాకు ప్రధానాకర్షణలుగా నిలిచాయని దర్శకుడు తెలిపారు. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలకు శ్రోతల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, వింటేజ్ ఇళయరాజా మ్యూజిక్ విన్న ఫీల్ ఉందనే ప్రశంసలొస్తున్నాయని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: రామ్, సంగీతం: మాస్ట్రో ఇళయరాజా, స్క్రీన్‌ప్లే, సంభాషణలు: పవన్‌ప్రభ


# ఫరియా ఇలా మాట్లాడేసింది ఏంటి.

## పవన్‌తో డేటింగ్, ఆయనతో మ్యారేజ్

జాతిరత్నాలు సినిమాతో చిట్టిగా తెలుగు ప్రేక్షకులకి దగ్గరైన అందాల ముద్దుగుమ్మ ఫరియా అబ్దుల్లా. ఆరుడగుల బుల్లెట్టు మాదిరిగా ఉండే ఈ అమ్మడు సొగసు, మేని విరుపులతో కుర్రాళ్ళకి కంటిపై కునుకు లేకుండా చేస్తుంటుంది. నటించిన తొలి చిత్రంలోనే తనదైన అందం ప్రతిభతో మెప్పించిన ఫరియా అబ్దుల్లా.. 'జాతి రత్నాలు'లో చిట్టి పాత్రతో హృదయాలను గెలుచుకుంది. ఇటీవల సినిమాలతో పెద్దగా అలరించని ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో మాత్రం తెగ సందడి చేస్తుంటుంది. తన అందచందాలతో కుర్రాళ్ల మైండ్ బ్లాక్ చేస్తుంది.జాతిరత్నాలు హిట్‌తో ఆమె తెలుగునాట స్టార్ హీరోయిన్ అవుతుందని అంతా అనుకున్నారు. హైట్ ఎక్కువగా ఉండడంతో స్టార్ హీరోల సినిమాల అవకాశాలు వస్తాయని అందరు అనుకున్నారు. కాని అనుకున్న రేంజ్‌లో మాత్రం ఛాన్స్‌లు దక్కించుకోలేకపోయింది. మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్‌లో గెస్ట్ రోల్, బంగార్రాజులో ఐటెం సాంగ్స్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ తర్వాత లైక్ షేర్ సబ్‌స్క్రైబ్‌లో హీరోయిన్‌గా నటించగా.. రావణాసురలో ఓ సైడ్ క్యారెక్టర్ చేసింది. అనంతరం ఆ ఒక్కటి అడక్కు, కల్కి 2898 ఏడీ, మత్తువదలరా 2 చిత్రాలలో నటించి మెప్పించింది. కోలీవుడ్‌లో తొలిసారిగా వల్లి మయిల్ అనే సినిమాలో చేస్తోంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమాపై ఫరియా ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఇక ఇళయ దళపతి విజయ్ వారసుడు జసన్ సంజయ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇవ్వనున్న చిత్రంలో హీరోయిన్‌గా ఫరియా ఎంపికైనట్లుగా కోలీవుడ్ టాక్. టాలీవుడ్‌లో అవకాశాలు లేకపోవడంతో కోలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది.తాజాగా యాంకర్ సుమ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో ఈ ముగ్గురు సూపర్‌స్టార్ల గురించి ఫరియా కీలక వ్యాఖ్యలు చేసింది. ముగ్గురు సెలబ్రెటీలతో డేటింగ్, లవ్, మ్యారేజ్ చేసుకోవాల్సి వస్తే ఎవరి పేర్లు చెబుతారని సుమ అడుగుతుంది. దీనికి ఫరియా స్పందిస్తూ.. తనకు అవకాశం వస్తే యంగ్ పవన్ కళ్యాణ్‌తో డేటింగ్, నాగార్జునతో లవ్ , ప్రభాస్‌ని పెళ్లాడాలని ఉందని చెప్పిషాక్ ఇచ్చింది.



# అలనాటి 'కాంత'



దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. 1950 మద్రాస్ నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మంగళవారం కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పుట్టిన రోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. 1950ల నాటి క్లాసిక్ రెట్రో లుక్‌తో పోస్టర్ ఆకట్టుకుంటున్నది. వినూత్నమైన పీరియాడిక్ కథాంశమిదని, నాటి ప్రజల జీవితానికి అద్దం పడుతుందని, భాగ్యశ్రీ బోర్సే పాత్ర కథాగమనంలో కీలకంగా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: ఝును చంతర్, నిర్మాతలు: రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్, దర్శకత్వం: సెల్వమణి సెల్వరాజ్.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI